Regd No. N. 46 / M. 3813

ప్రతి సోమ, గురువారము వెలువడు జాతీయ పత్రిక
సంపుటము ౧౬
సంచిక ౫౪

ఏడిపత్రిక ఒక అణా

గోలకొండపత్రిక

హైద్రాబాదు దక్కన్
శా. శ. ౧౮౬౩
వృషసం॥ర
ఫాల్గుణ బ॥ ౭
సోమవారము
౯-౩-౧౯౪౨

జావాలో జపానుసేనల పురోగమనము

ఆస్ట్రేలియా ఉత్తరభాగముపై విమానాలదాడులు

బర్మాలో యుద్ధము

[illegible]

ఇండియాలో స్థితి

[illegible]

చైనాలో యుద్ధము

[illegible]

ఫిలిప్పైను దీవులలో యుద్ధము

[illegible]

ఆస్ట్రేలియావారితో యుద్ధము

[illegible]

డచ్చి ఈస్టిండీసులో యుద్ధము

[illegible]

అట్లాంటిక్ సముద్రములో జర్మనుజలాంతర్గాములు

[illegible]

రష్యాలిబియాలలో యుద్ధము

[illegible]

పోర్చుగీసుదీవులపై యుద్ధము

[illegible]

మార్చి ఒకటవ తేదినాటి విశేషాలు

[illegible]

పండిత మాళవ్యాగారికి పత్నీ వియోగము

[illegible]

అమెరికావారు ఇండియాకు సహాయముగా వత్తురా?

లండనులోని యిండియా కార్యాలయము రద్దుచేయుటవల్లనేమి, లార్డు లిన్లిత్గో గారు ప్రభుత్వాధికారమును వదలి వేయుటవల్లనేమి అమెరికా వారు ఇండియాకు సహాయముగావస్తారని వదంతిగా నున్నది.

గోలకొండ డైరీలు అయిపోయినవి

ఇక 1351 ఫ, డైరీలకొరకు వ్రాయవద్దని ప్రార్థన.

మేనేజరు
గోలకొండపత్రిక

ఆయుర్వేదాభివృద్ధి కవసరములు

ఆంధ్రాయుర్వేద పరిషదధ్యక్షుని సూచనలు

సంస్కరణము

మన వైద్యవిద్యాధికులు—మనకు యశాలాభములగ దొరికిన గ్రంథములను పాశ్చాత్య గ్రంథములుగ చేర్చరచుకొని పరీక్షలను జరుపుకొనుచున్నారు, వానిలో లేఖకప్రమాదములవలన కలిగిన వానికొన్నింటిని సంస్కరించుకొనవలసి యున్నది. చింతామణి బసవరాజీయము ఆంధ్రదేశమున ప్రసిద్ధములు. లంఘనము చేయించుట ఆంధ్రులకు బాగుగ తెలియును, లంఘనవిషయమున ముద్రిత ప్రతులలో "లంఘనం త్రివిధం ప్రోక్తం వాత పిత్త కఫేష్వథ లంఘనం చోపవాసశ్చ స్వల్పలఘు భోజనం లంఘనం చోష్ణపానీయం లంఘనం పరమౌషధమ్" అనియున్నది. వాతజ్వరమునందు ఉపవాసము చేయించుట విరుద్ధముగదా! "లంఘనం నేష్యతే శుద్ధ వాతక్షయాగన్తుజీర్ణజ్వరిషు" "కఫపిత్తేద్రవే ధాతౌ సహతే లంఘనం మహత్ అనుక్షయాద్వాపి వాయుర్న సహతే క్షణమ్" అను సటుల వాతజ్వరమునందుపవాసము చేయించరాదు పైవివిధ జ్ఞానము లేనిపండితులచే స్వల్పలంఘనము యొక్క నిర్ణయించవలసి యున్నది. కొన్ని ప్రాతప్రతులలో "లంఘనం త్రివిధం శ్లేష్మ వాతపిత్తజ్వరేషు చ లంఘనం చోపవాసశ్చ స్వల్పలఘు భోజనం లఘులంఘనం జలపానం చ లంఘనం పరమౌషధమ్" అను పాఠముకలదు. యుక్తమనిపండితులభిప్రాయపడినచో గ్రహించవచ్చును,

మరియు మనశాస్త్రమునందు "పురాణాః ప్రవిలీయంతే నవీనాః ప్రాదుర్భావతే" కొన్ని ప్రాత వ్యాధులురూపములేకపోవుననియు క్రొత్తవ్యాధులు కొన్ని జనించుననియు అన్ని వ్యాధులకును పేర్లు నిర్ణయించలేము—కావున దోషానుగుణముగ వ్యాధిలక్షణములను నిర్ణయించి చికిత్సలు చేయవలయునని "వికార నామాకుశలో నజిహ్రీయాత్కదాచన నహిసర్వవికారాణాం నామతోస్తి ధ్రువాస్థితిః" ఇని శాస్త్రకారులవచించియున్నారు కనుక ప్రస్తుతము వ్యాపించియుండు వ్యాధులలో—"శ్వానయు" ఫ్లూ రసి, మొదలగునవి వ్యాధిలక్షణ చికిత్సలతో ప్రచురించిన వైద్యయువకులకును ప్రజలకును ఉపకరించినవారమగుదుము.

ఆంధ్రరాష్ట్రమున ఔషధ కర్మాగారమును వనస్పత్యుద్యానములను నెలకొల్పి—ప్రతిముఖ్యపట్టణమునందును రోగివసతులతోడ మహాచికిత్సాలయములను ఆరోగ్యభవనములను నిర్మించుటకు మనము ప్రయత్నించవలెను. మన వైద్యము సాంకర్యము జెందకుండునటుల కాపాడవలయునని ప్రాచీనచికిత్సావిధానములను మధ్యాహారాదినియమములను స్వయముగ వైద్యులు రోగులకొసంగి వారికలవాటుపడునటులచేసి వారివారిగృహములయందువారు స్వయముగ నెరవేర్చుకొనునటుల చేసినప్పుడే మధ్యకాలమున వచ్చినఅపవిధానసౌకర్యవ్యామోహము నశించి ప్రాచీనాచారవిజ్ఞానము వ్యాపించును-

మన వైద్యయువకులు పరీక్షలలో కృతార్థులై నప్పుట ఆయామండలములలో ఆయుర్వేద మహాచికిత్సాలయములలో రోగిపరిచర్యచేసి "దృష్టకర్మా శుచిర్దక్షః" అనునటుల అభ్యస్తకర్మముపొందినపిమ్మటనే స్వతంత్ర వైద్యులుగ పనిచేయుట గూడదు. అట్టియవకాశమును కలిగించవలెనని ప్రతిమండల ముఖ్యపట్టణమునను అష్టాంగవిశిష్టములగు వైద్యశాలలుండవలెను లేనిచో "బహుశ్రుతోపి అకృతయోగ్యః కర్మస్వయోగ్యో భవతి" అనుటతప్పదు. కావున మన రాష్ట్రమునందు సర్వాంగసుందరమైనఆయుర్వేదశాలలను స్థాపించినపుడు మన వైద్యులకు "శాస్త్రం జ్యోతిః ప్రకాశార్థం దర్శనం బుద్ధిరాత్మనః తాభ్యాం భిషక్సుయుక్తాభ్యాం చికిత్సన్నాపరాధ్యతి" అనుకీర్తి కలుగును.

ప్రసూతి తంత్రము

పురుషులకంటె స్త్రీలకు వైద్యవిద్యముఖ్యమైనది. ప్రజనశక్తిపోషణము మొదలగు లోకకల్యాణకార్యములన్నియు వారియధీనములైయున్నవి. ఆహారాదిద్రవ్యగుణములు వారెరింగియుండిన ఏయింటనైనను వ్యాధులుకలరా? త్రుసా? పథ్యాహారవిధానములు వారెరింగియుండిన ప్రపంచమునందు సాధ్యవ్యాధులకుతావులేదు. శారీరశాస్త్రమును వారు తెలిసియుండిన అల్పాయుష్కులగు సంతతినికనరు. వారే వైద్యవిద్యనుగరచి ప్రాచీనాచారముల నలవరచుకొనిన "పుత్రాన్ జనయతే వీరాన్ మేధావ్యాన్ ప్రియదర్శనాన్" అనినయొక ఔషధగుణమును చెప్పినటుల మహావీరులను దేశస్వాతంత్ర్యసంపాదకులను ప్రసాదింప జేయుదురు, ప్రస్తుతము స్త్రీశిక్షణమును వైద్యవిద్యాశిక్షణమును మన ఆంధ్రయువతులు పొందినయెడల "యాభిస్సంకటకాలికో వ్యవహార్యః ప్రసవితా స్వస్య యాభిర్యశస్య గ్రంథాపివాతః కుర్యే వమాంత్రికామ్" అను ప్రాచీన రత్నాకరాది గ్రంథకర్తలు చెప్పినటుల స్త్రీలకు స్త్రీలే ప్రసవములను జరిపింపకీర్తిని పొందుదురు లోకమునకును క్షేమముకలుగును. ప్రస్తుతము ఆంగ్లవైద్యవిధానమున కుదురని సూతికావ్యాధులు సుఖముగా సాధింపదగినవియైయుండును

సెంట్రల్ బోర్డు

రాష్ట్రసంఘము మొదట అర్హతలను నిర్ణయించి వారివారి అవశ్యకతనుబట్టి రిజిష్ట్రేషను చేయించదలచుకొనినవారిని రిజిష్టరుచేయించి రాష్ట్రసంఘములద్వారా రాజధానికి సంబంధమును అంగీకారమునకై కలిగించవలెను. అటుగాకనిరిజిష్ట్రేషను క్రమముగ జరుగుటలేదనిరేమి చెప్పవలయును—వైద్యవిధానచట్టములను కొన్నిటిని ఈ రిజిష్ట్రేషను ముడిపెట్టి యిక్కట్టులమగలిగించుట వైద్యులకు ఎన్నడుతేలికస్థమును దరిద్యమిచ్చి కొనితెచ్చుకొనునటుల నేర్పడుచున్నది. మన వైద్యసంఘములుమనకు అవసరమైన విషయములను చర్చించి నిర్బాధకముగ నుండునటులచట్టమును తముచేయవలయును— రాష్ట్ర సంఘమునుండి సరియైనప్రతినిధులు రాజధాని బోర్డుకు వెళ్ళవలయునుగాని రాజధానిపై పంద్రెండుమంది నగరిప్రాతినిధ్యము సరియైనదికాదు— ఇదివరలో జరిగిన రిజిష్ట్రేషను అర్హతలనుబట్టి చేసినదికాదు, అయోగ్యులను తీసివైద్యుల ద్రవ్యమును గవర్నమెంటు కులకు లక్షలకొలది ముట్టింపజేసిరి. అట్లయిన రిజిస్ట్రేషను చేసికొనినవారు ఏ-వర్గకలరు. వారినేల రిజిష్టరుచేయరాదు? అర్హతలను గుర్తించక రిజిష్టరుచేయునపుడు రిజిష్ట్రేషను ఫీజు అందరికొకటియైనపుడు ఎ. బి. క్లాసు లెందుకు? ఈ విభేదమువలన వైద్యసంఘములో బి క్లాసువారికిని ఎ క్లాసువారికిని వైమనస్యమేర్పడుచున్నదే గాని యర్థయులకును ప్రయోజనమగుటలేదు,

వైద్యశాలల తనిఖీ

ఆయుర్వేద వైద్యశాలలను తనిఖీచేయుటకు ఆయా జిల్లాడాక్టర్లకు అధికారమొసంగిరి. వారిలో కొందరుఆయుర్వేదాభిమానము గలవారున్నారు. కొందరు ఆయుర్వేదమంటే ద్వేషించువారును గలరు. మొదటివారు అభిమానముకొన్ని చోటులను, రెండవవారు ద్వేషముకొన్ని చోటులను చూపుచుందురు. ఇయ్యది ఆయుర్వేద వైద్యశాలలదురదృష్టమువలన తప్పను. ఆయుర్వేదమునందు ప్రవేశములేనివారు తనిఖీ చేయుటెట్లు? కాబట్టి ఆయుర్వేద వైద్యులకే తెలిసిన తేలిన మొనగి వైద్యశాలలనువారే తనిఖీచేయునట్లు మనసంఘము గవర్నమెంటును తెలుపుకొనవలెను లేక ప్రతిజిల్లాయందును జిల్లాడాక్టరు అధీనములోనుండు గవర్నమెంటుహాస్పిటలులో ఒకఆయుర్వేద వైద్యశాలనుస్థాపించిఅచ్చట ఆయుర్వేద వైద్యులు గౌరవవైద్యులుగగాని, గౌరవవేతనము మీదగాని, ఉచితవేతనము పుచ్చుకొనిగాని పనిచేయునట్లు గవర్నమెంటువారిచే అంగీకరింప చేయవలయును. అట్లుచేయుటచే ప్రతిదినము ఆయుర్వేద చికిత్సలను వారుస్వయముగజూచుటకును రోగులకు ఏవైద్యమునందు ప్రీతిగలదో ఆవైద్యమునందే చికిత్సలనుపొందుటకును అవకాశమేర్పడును, ఈ విధానము వైద్యులు మొదలగు ప్రభుత్వము లందున్నది.

ప్రభుత్వము

మన ఆంధ్రఆయుర్వేదపరిషత్తునకు ఆయుర్వేదీయ శాలికలను పెంచుటకును, కట్టడములు నిర్మించుటకును ఉత్తమక్షేత్రము నొసంగినందులకై ప్రభుత్వమునకు హృదయపూర్వకాలి వందనము లర్పించుచున్నాడను. విజయవాటీయందు దొరకినసహాయమే సింహపురాది పట్టణములకు దర్పమై ప్రతిష్టణమునందును ఇటొద్ధి ప్రభుత్వ సహాయముగలుగుటకును ప్రార్థించుచున్నాడను.

ఓషధులు

మన వైద్యవిద్యాంగములలో ఒక్కొకటుగా శ్వేతనేగొప్పవ్యాధులను కుదుర్చునంతటి ప్రతిభగలవారున్నారనిచెప్పుటకుసంతోషముగనున్నది. ఈవిద్యాపీఠమునందుత్తీర్ణతగాంచిన ఆయుర్వేదరత్నం డి. యన్. నారాయణపండితులు మధుశాకనియూలికచే మధుమేహమును నివర్తింపజేయుచు ఖ్యాతిని గడించినారు, ఈ పరిషత్తునందుగల విద్వాంసులు నేకులు వారివారి ప్రతిభాదిశేషమున గన్గొనినసూతనవిషయములను లోకోపకారముకొరకు ప్రచురించుటకై సిద్ధముగనున్నారు.

ఆంధ్ర బాలసంఘపు తృతీయ వార్షికోత్సవము

(స్వ.వి) మహబూబునగరు ౨౫-౫-౪౧.

నేటి సాయంత్రము ౬ గంటలకు ఆంధ్ర బాలసంఘపు తృతీయ వార్షికోత్సవసభ ప్రారంభమాయెను. సభాస్థలము అలంకరింపబడియుండెను. సంఘ సభ్యులు ఇతరవిద్యార్థులేకాక వ్యాపారస్థులును, ఆంధ్రనాయకులని చెప్పదగిన శ్రీ నందగిరి వెంకటరావుగారును శ్రీ యం. నారాయణరావు వకీలుగారును, పి. నరసింహారావుగారును, ఏ. చన్నకేశవులుగారును, అగ్రప్రధానుడగు గోలకొండ శిద్ధిలింగప్పగారును శ్రీ మహాబుబ్నగరము మంత్రియగు వెనూరు చిన్నప్పగారు మొదలగువారు దయచేసియుండిరి. కనీసము (౫౦౦) జనము సభకు వచ్చిరి. ఈసభకు జిల్లా ఆంధ్రకార్యదర్శిగారగు శ్రీ పి. హనుమంతరావు వకీలుగారు అధ్యక్షపదవి నలంకరించిరి.

కార్యదర్శిగారగు పి. రామచంద్రారెడ్డిగారు నివేదికను చదివివినిపించిరి. వ్యాసంఘసభ్యులకృషిచే ఈసంఘమునకు పేరువచ్చినది తెలిపిరి. కార్యక్రమము ప్రారంభింపబడెను. ఎనిమిదిచర్చలలో ముగ్గురికి బహుమతులు యం. నారాయణరావు వకీలుగారు పరిశీలించి బహూకరించిరి.

శ్రీ వెనూరుచిన్నప్పగారు ఆంధ్రభాష ప్రతి ఆంధ్రదేశీయునకు ముఖ్యముగాన ప్రతిసభ్యుడు మాతృభాషలో మాటలాడవలెననికోరిరి. నగోలి పరిడుగలో అనాచారములైన వ్యవహారముల చేయక రాముడు ఏరీతిగాదహనమయ్యెనో అరీతిగ నేటివలోనిమధ్యనమలదహించి శ్రీ ఏ. చెన్నకేశవులు ఆంధ్రబాలసంఘముయొక్క పూర్వస్థితిని ప్రస్తుతస్థితిని వెల్లడిస్తు ఆంధ్ర విద్యార్థులెల్లరు తమ ఆంధ్రభాషాభివృద్ధికై ఈసంఘములో చేరవలయునని సలహానిచ్చిరి.

సభాధ్యక్షులవారు విద్యార్థులలో ప్రతివిద్యార్థి మతభేదములేక విశాలదృష్టితో మెలంగవలయునని బోధించిరి.

(స్వ.వి) మహబూబునగరం, ఫిబ్రవరి ౨౪ ఆంధ్ర బాలసంఘపు తృతీయ వార్షికోత్సవము శ్రీయుత పి. హనుమంతరావు వకీలుగారి అధ్యక్షతలో జరిగెను. శ్రీయుత పి. నరసింహారావు వకీలు, శ్రీ నాన్సాటి సత్యనారాయణగారు సైతము విచ్చేసియుండిరి. పండ్రెండుమించినవిద్యార్థులు కూడియుండిరి.

మాధ్యమిక పాఠశాల విద్యార్థుల ఉపన్యాస పోటీపరీక్షయుండెను. దీనికిపదుగురు కండెంబరు అభ్యర్థులుండిరి. ఉపన్యాసపరీక్షలన్నైన న్యాయనిర్ణేతలుగా నుండుటకు అధ్యక్షులతోపాటు శ్రీ ఏ. చెన్నకేశవులుగారు, శ్రీ పి. నరసింహారావుగారలుండిరి. ఈదిగువవారికివరుసగా మొదటి, రెండో మూడో బహుమతులు ఇచ్చిరి.

౧. జనార్ధనారెడ్డి, ౨. బాలకృష్ణారెడ్డి, ౩. లింగారెడ్డి, విద్యార్థులు.

కార్యనిర్వాహకవర్గ సభ్యులకుకూడ బహుమతులు ఇవ్వబడెను. ఈసంఘపుకార్యదర్శిగారికి సంఘమునకు నుండి శ్రీ భగవద్గీత బహుమతిగా నొసంగబడెను. శ్రీ ఏ. చన్నకేశవులుగారికి సంఘమునకు చేసినసేవను గూర్చి సంఘమునకు నుండి ఒక గ్రంథము బహుమతిగా నొసంగబడెను. శ్రీ నాన్సాటి సత్యనారాయణగారు విద్యార్థులకు హితబోధచేస్తు నేడు వేయబడుచున్న చదువువలన విద్యార్థులకు గాని వారి ఉద్యోగములకు గాని పనికిరాదనియు ఏమి ప్రయోజనము లేదనిరి.

బందోబస్తు అమలులేదు

(స్వ.వి) ఆవచర్ల ౨౩-౪-౪౨

కచ్చురకల్లు గ్రామమునకు చెందిన సమరరాజలీఖాన్ గారి జాగీరులో చేరినది. బందోబస్తు కొలతలు ఆయనప్పటికి రైతులభూములు ఎంతవరకున్నవో వాటిపైవన్నులు ఎంతఏర్పాటు చేయబడినవో వినిపించలేదు. పూర్వపురీతిగ చేతకాలమునకొని కాకపోని అడ్డగోలుగనూ బంధిచేసివారు ఏర్పాటుచేసి నపన్ను రైతులవిధిగా చెల్లించవలెనివదే. రైతులు బందోబస్తుప్రకారము పన్నులు చెల్లింతుము, ఏర్పాటు చేయబడ్డపన్ను యెంతనో తెలుపవలసినదనివిచారింప రెండుసంవత్సరములన్న ఎంతఅగునో అంతజారాజా జాగీరుదారునకుచెల్లించిన యాలవులు చూపగలవని పట్వారి బెదరింపులు, ఇట్టికష్టకాలములో జాగీరుదారునకు రజారాయిద్వారా నివేదిని ఇబ్బందులు జరుగుచున్నట్లు తెలిసినది.

ఈ రైతులవరిపొలములను తమబావినీరు సహాయమునపండించుకొందురు. కుంటనీరు వాడుకొనిన గుత్తపాలాను మొ. చిపారజాలదు. కాలము గాని రోజులలో కుంటకునీరు రావడ కష్టము. కాల్వలో మాఫీఇచ్చినను జాగీరులో అమలుచేయరు ఈ లాటివెన్నియో యిబ్బందులు రైతులకున్నవి.

(బావులుత్రవ్వుట)

(ఓ.వి) పోచారం ఫిబ్రవరి ౨౨

ఈగ్రామం రాజాలక్ష్మారావుగారి జాగీరులో చేరినది. గ్రామంలో వర్షాలు లేనందున నీటిలేక ప్రజలుచాలా బాధపడుచుండిరి. చిన్నరాజాలక్ష్మారావు జాగీరుగారును మరియువారి కార్యదర్శియగు రామరావు దొరగారును యీగ్రామం దయచేసి స్వయంగా బావులు తిరిగిచూచిరి. వాటిలో నీరుఅందేపర్యంతం త్రవ్వగలందులకు అజ్ఞ యిచ్చిరి.

మహిళా సభాధ్యక్షురాలి పర్యటనము

(ప్ర.వి)

నిజాంరాష్ట్రీయాంధ్రమహిళా సభాధ్యక్షురాలగు శ్రీ రంగమ్మ ఓబులరెడ్డిగారున్నూ, కార్యదర్శిని సీతాకుమారిగారున్నూ ఒరంగల్లుజిల్లా పర్యటనకొరకు ౧౯-౨-౪౨ బయలుదేరి ఓరంగల్లుకు వచ్చినారు. అక్కడిప్రముఖులు, స్త్రీలు వారిని స్టేషనువద్ద సన్మానించి, శ్రీ దేశముఖు శ్రీనివాసరావుగారింట్లో దింపినారు. సాయంకాలం శ్రీ రాజరాజేంద్ర ఆంధ్రభాషానిలయమును, దర్శించినారు. ౧౯ఫిబ్రవరి నాడు మధ్యాహ్నము ౧౨గం॥ హనుమకొండలో స్త్రీల సభజరిపినారు. విద్యావతులైన స్త్రీలుచాలామంది పాల్గొన్నారు రంగమ్మగారు, సీతాకుమారిగారు మహిళాసభ చేయుచున్న పనిని, తీర్మానములనుగురించి మాట్లాడినపిదప త్రింది జిల్లాసంఘమును ఏర్పరచినారు. అధ్యక్షురాలు శ్రీమతి పరబాసరస్వతీదేవిగారు, ఉపాధ్యక్షురాండ్రు గరికిలోటి రమాబాయిగారు, ఎ. వారాహారా లక్ష్మీబాయిగారు, కార్యదర్శిని కె. కనకరత్నమ్మగారు, సహాయకార్యదర్శిని మారాజు రామాబాయిగారు మరికొందరు సభ్యురాండ్రు సాయంకాలము ౩ గంటలకు మట్టెవాడలో వైశ్య స్త్రీల సభజరిపినారు. అక్కడ స్త్రీవిద్య, మాధవిద్యాలయములు, స్త్రీల హక్కులు మొదలైనవాటినిగురించి ఉపన్యసించిన తరువాత ఆర్య వైశ్య సంఘమువారి సన్మానమునుకీసుకున్నారు. ౬ గంటలకు రామమందిరములో స్టూడెంట్సుయూనియన్వారు యువకులసభ ఏర్పాటుచేసినారు. స్త్రీలుకూడా చాలామంది వచ్చినారు. శ్రీ హయగ్రీవాచార్యులుగారు శ్రీ రంగమ్మగారిని సీతాకుమారిగారిని సభవారికి పరిచయంచేసి సంఘపక్షమున సన్మానపత్రమును సమర్పించినారు రంగమ్మగారు జవాబుచెప్పికృతజ్ఞతలు చెప్పి యువజనోద్యమమునుగురించి కొద్దిగా చెప్పినారు. సీతాకుమారిగారు విద్యార్థుల కర్తవ్యమును గురించి ఉపన్యసించుచు అఖండభారతదేశ సౌభాగ్యము యువకులమీదనే ఆధారపడియున్నదనీ, కేవలము రాజకీయవేత్తలూ, శాస్త్రకారులు, గొప్పఅధికారులూ, ఈవిద్యార్థులలోనుంచే అవతరించాలనీ వీరు బాధ్యత గుర్తించవలెననీ స్త్రీలను స్త్రీజనోద్యమాన్ని గౌరవించడంఇప్పటినుంచీ నేర్చుకోవలెననీ ఆంధ్రభాషను గౌరవించవలెననీ దేశీయవస్తువులను వాడవలెననీ చెప్పినారు, సంఘాధ్యక్షులు కృతజ్ఞతలుచెప్పినతరువాత సభచాలించినారు.

శుక్రవారము ఉదయం ౬గంటలచార్జితో శిథిలములను చూచి ద్యాక సంఘమువారి సన్మానమునుగైకొని ఖమ్మంమెట్టుకు వెళ్ళినారు.

ఖమ్మంమెట్టు

ఇక్కడ చాలామంది స్త్రీలు స్టేషనుకువచ్చి స్వాగతమిచ్చి శ్రీ కొమ్మిశెట్టి వీరయ్య చౌదరిగారిభవనంలో దింపినారు. తరువాత ఈరాష్ట్రంలోని ప్రముఖగ్రంథాలయములలో ఒకటైన "విజ్ఞానవికేతనం"పరిశీలించినారు. దీనిలో తెలుగులోని ఉత్తమశ్రేణికి చెందినగ్రంథములు చాలా సేకరించినందుకును, నికేతనము చాలాస్వక్రమపద్ధతులపైనడుపుచున్నందుకును మాకార్యనిర్వాహకులను, ముఖ్యంగా కోరాద నారాయణరావుగారిని ప్రశంసించినతరువాత వైశ్యసంఘాధ్యక్షులైన శ్రీ అక్షయలింగంగుప్తగారింట్లో స్త్రీలసభ జరిపినారు. రంగమ్మగారు, సీతాకుమారిగారు మహిళాసభఉద్దేశ్యములను తీర్మానములనుగురించి ఉపన్యసించినారు. స్థానికులైనయల్లాప్రగడసుబ్బాయమ్మ, జ్ఞానరత్నం వాళిజర్లవీరలక్ష్మిగార్లు స్త్రీవిద్యావశరములనుగురించి ఉపన్యసించినారు.

శనివారంఉదయం స్థానికసంస్థలలో ముఖ్యమైన హరిజనపాఠశాలలు, ఆంగ్లేయాళి రాష్ట్రశాలలు, కమ్మహాస్టలు, సందర్శించినారు. మధ్యాహ్నము పర్వదేవభట్లరామనాథంగారి ఇంట్లో స్త్రీలసభజరిపినారు. సభకు చాలామంది స్త్రీలు. కొద్దిగాపురుషులూవచ్చినారు. రంగమ్మగారు, సీతాకుమారిగార్లు మహిళోద్యమమునుగురించి ఉపన్యసించినతరువాత ఈ క్రింది శాఖాసంఘమేర్పరుపబడెను:-

అధ్యక్షులు- ఆయితరాజు రుక్మిణీదేవిగారు, ఉపాధ్యక్షురాలు- కొలిపాక సర్వవతీదేవిగారు, కార్యదర్శిని- చాపరాల లలితాకుమారిగారు, సహాయకార్యదర్శిని- కొమ్మిశెట్టి కమలాకుమారిగారు, మరికొందరు సభ్యురాండ్రు సాయంకాలము పురప్రముఖులను కార్యకర్తలను సందర్శించి ఆదివారంఉదయం మానుకోటకు వెళ్లినారు.

మానుకోట- ౨౪ ఫిబ్రవరి,

శ్రీ మహిళాసభాధ్యక్షురాలగు శ్రీ రంగమ్మగారు, కార్యదర్శిని సీతాకుమారిగారు, ఈ కింద యం మానుకోటకు వచ్చారు. పురవాసులు స్టేషను వద్ద ఘనమైనసన్మానమునుజరిపి శ్రీమతి డి. సుగుణాదేవిగారిఇంట్లో దింపినారు. సాయంకాలము వారిఇంట్లోనే స్త్రీలసభచేసినారు. ఈక్రింది కార్యనిర్వాహకవర్గములో తాలూకా మహిళాసంఘమును స్థాపించినారు.

అధ్యక్షురాలు- శ్రీమతి రావులపూలాబాయి దేశముఖ్యురాలు, ఉపాధ్యక్షురాలు- శ్రీమతి పట్ట కవిసుగుణాదేవి, కార్యదర్శిని- పాందూరి పర్వతవర్ధనమ్మ, మరికొందరుసభ్యురాండ్రు సోమవారము నాడు శ్రీకృష్ణ గ్రంథాలయమును, వైశ్యయువజనసంఘము వారి ఉచితవ్యాలయమును దర్శించినారు. సాయంకాలము తిరిగి స్త్రీలసభజరిపి ఇష్టగోష్ఠి చర్చలుజరిపినారు. మంగళవారంఉదయం పౌరుల ఘనమైన వీడ్కోలుతో హైదరాబాదుకు వెళ్ళిపోయినారు.

శ్రీ జమనాలాల్ బజాజ్‌గారి స్మారకసభ.

(స్వ.వి) మహబూబునగరం

నిన్న సాయంత్రము ౭గం॥౬లకు ఆర్యసమాజ మందిరములో ఆర్యప్రధాన శిద్ధిలింగప్పగారి అధ్యక్షతలో కాంగ్రెస్ నాయకుడు నిరాడంబర త్యాగియునగు శ్రీ జమనాలాల్ బజాజ్ గారి స్మారకసభ జరుపబడెను. వెనూరుచిన్నప్పగారు అధ్యక్షులవారు శ్రీ కె. మల్లప్పగారు దేశ నాయకుని స్మారకవిషయమునుగురించి ఉపన్యసించిరి.

హోలీపండుగ వైభవము

ఈసంవత్సరము గడచినవత్సరమువలెకాకరంగులాదిక చల్లుటలాదిక శ్రీ రామభక్తసమాజమువారు అందరిఆహ్వానముచేసి మందిరములో సంఘమునేర్పరచి మేళతాళములతో భజనతో బజారుమొత్తములో తిరిగి అందరుకలిసి నూరప్పబావిడికి వెళ్లిరి. తిరుగ మేళతాళములతో మందిరమునకువిచ్చేసిరి.

సాయంత్రము ౭గం॥కు ఊర వెలుపలనున్న శివాలయములోచేరిరి. శ్రీ కొండారెడ్డిగారు భజనచెప్పిరి. అందరుభక్తివిషయమై రామనామమహిమవిషయమై మాటలాడిరి. శ్రీ శిద్ధిలింగప్పగారు(ఆర్యప్రధాన)వైదికధర్మమునుగూర్చి వారిజనులకు సహాయముచేయుటవిషయమై ఉపన్యసించిరి. తుదకు అల్పాహారవినుసమాజమువిక్కనుండిచేయుబడెను. కామదహనములో వైదికధర్మరీతి అనుజయఘోషలుచేయుచు ప్రవర్తించిరి.

౧౩ గృహముల హోలీ

(ఓ.వి) ౩౦-౨-౪౧

చిలుకోడు తా॥ మహబూబాబాద్ జిల్లా వరంగల్ గ్రామములో వృషసం॥ ఫాల్గుణ శు॥ ౧౫లు అనగా హోలీపండుగనాడు రాత్రి౧౧గంటలకు తదకమల్లశెట్టియ్యరామయ్య కొట్టములఇండ్లుఅంటుకొనెను. గాలి అపారముగావీచుటచే దానికి చుట్టుప్రక్కల నుండుఇండ్లు కూడ అంటుకొని మండజొచ్చెను. ఇండ్లలోని సామానులు ధాన్యము తెచ్చుటకు వీలులేకుండెను. అసలు బావులలోనీరులేనందువలనే అధిక అపాయము కల్గినది. ఇంతలో శ్రీ వెంకటరెడ్డి దేశముఖుగారును యింక వచ్చి కాలుచున్న గృహములను చల్లార్చిరి. మొత్తం ౧౩గృహములు అగ్నికిఆహుతిఅయినవి. దీనివలన అపారనష్టము కలిగినదనియు తెలియుచున్నది. కాలిపోయిన గృహస్థులకు తినుటకు కట్టుటకుకూడ కరువయ్యెను. ఇట్టిపనిఎవరిచేతనో అయినదనిప్రజలువాదుకొనుచున్నారు.

సంయుక్త రాష్ట్రమందు అక్షరజ్ఞానప్రచారము

ఫిబ్రవరి ౨౮వ తేదిన సంయుక్తరాష్ట్రమందు అక్షరజ్ఞానప్రచారదినము, ఆరోజు రాష్ట్రమందంతట ఉదయము ప్రభాతభేరీలు. సాయంకాలము బహిరంగసభలు జరుపబడినవి. ప్రజలలోఅవిద్యను తొలగించవలెనని పెద్దపెట్టలపైవ్రాసి వాటినంతటనుత్రిప్పిరి. లక్నోనగరమందు విద్యార్థులు ఈప్రచారమందు పాల్గొనిరి. సాయంకాలము బహిరంగసభలయందు చదవబడిన గవర్నరుగారిసందేశములో నిట్లుండెను. "అక్షరజ్ఞానప్రచారకవము నేడీరాష్ట్రములో నాలుగవఏటిది జరుగుచున్నది...... ఈరాష్ట్రమందు విద్యలగరుపజరుగునట్లు మానవలెను, సంయుక్తరాష్ట్రపు విద్యాశాఖవారు ఈవిషయమున్నప్రజలనుండిసహాయము పేక్షించుచున్నారు. ఈప్రచారముచురుకుగా సాగవలెనన్నచో సహాయము అవసరము, పూర్వసంవత్సరములందు మంచిఅభివృద్ధి జరిగినది, ఆఅభివృద్ధి అట్లేయుండుటయేగాక ఈఏటి ప్రచారమువలన ఇంకను వృద్ధిపొందగలదని ఆశించుచున్నాను"

గోలకొండ పత్రిక

వృషనామ సం॥ర ఫాల్గుణ బ॥ ౭ సోమవారము

మితపాన ప్రచారము

హైదరాబాదు ప్రభుత్వమువారు మితపాన సంఘమును (టెంపరెన్సు సొసైటీని) స్థాపించి దానిద్వారా కల్లుసారా వల్లనుండు గంజాయి మున్నగు "మత్తుద్రవ్యాలను వీలైనంత వరకు తగ్గించవలెను" అని ప్రచారము చేయుచున్నారు. పాఠకులు వారి కష్టానికి వారివిశ్వాసానికి మెచ్చుకోవలెను. వారుగతవారము రాష్ట్రమంతటను సభలుచేయించినారు. పలుతావుల ఊరేగింపు చేసినారు మంచిమంచి ఉపన్యాసాలు గొప్పగొప్పవారిచేత ఇప్పించినారు.

మద్యపానమువలన నష్టములేదని ఎవరంటారు. త్రాగేవారు నష్టముందని అంటారు. త్రాగనివారును అదేమాట అంటారు. ప్రభుత్వమువారును అదేఅభిప్రాయముకలవారై ఉన్నారు. ప్రచారకులు అదేప్రచారము చేయుచున్నారు. నాయకులు, ప్రచారకులు, అధికారులు, వేదాంతులు, తత్వవేత్తలు, సంస్కారులు, తుదకుసనాతనులున్నూ, మద్యపానమువలన నష్టాలెన్నికలవో అవన్ని ఏకఘాటిగావర్ణించిచెప్పుతారు. ధర్మశాస్త్రాలు వేదాలు పురాణాలు ఖురానేషరీఫ్, బైబిలు ఇంకాప్రపంచములో ఎన్నిమతాల గ్రంథాలున్నవో అవన్నిటి నుండి మద్యపాననిషేధమును గురించి ధర్మప్రమాణాలను ఎత్తిచూపుచున్నారు. డాక్టర్లు అలోపతిక్ ఆయుర్వేదిక, యూనానీ, హోమియోపతిక్, మున్నగు, శాఖోపశాఖలవారందరును ఆరోగ్యమెట్లునష్టమగునో బాగానిరూపించి నిరూపించి ఉపన్యాసాలు ఘాటుగా యిస్తారు. ఇంతమంది ఇంతపట్టింపుతో ఇంతశ్రద్ధతో ప్రచారము చేసినతర్వాత ఎన్నడో యీమద్యపాన పిశాచమువన రాష్ట్రమునుండి సమూలముగా నిశ్శేషముగా నిర్మూలమై యుండవలసిన దేకాని అనుభవమేమి తెలుపుచున్నదో చూడుడు. హైదరాబాదు ప్రభుత్వము వారు మత్తుద్రవ్యాలపై పన్నులు ధరలు ఎక్కువచేస్తే త్రాగుటమానుకొంటారని తెలుపుతూ అబ్కారీపన్నులను ఎక్కువ చేయుచూ వచ్చినారు. ఈ ప్రకారము చేయుటవలన త్రాగువారిసంఖ్యతక్కువ కాదనియు సర్కారీ ఆదాయముమాత్రము ఎక్కువగుననియు వారికితెలియును,మనకును తెలియును. ప్రభుత్వమువారు అబ్కారీ పవాళ్లుఎక్కువచేయించినారు. లైసెన్సు కట్నాలు పెంచినారు. దుకాణాలుతక్కువచేసినారు. విదేశీ సారాపై సుంకాలుఎక్కువచేసినారు. ఇంతచేసినా మద్యపానము తగ్గలేదేమిరా అని "మద్రాసుసిస్టం" అనుపేర ఒకక్రొత్త పద్ధతిని కనిపెట్టినారు. కల్లుచెట్లపై పన్నులు వేసినారు. వాటిని ఏటేట ఎక్కించుచు వచ్చినారు. తుదకుఫలితమేమి? ఈపట్టిక చూడుడు.

సంవత్సరము	అబ్కారీ ఆదాయము
౧౩౪౭	౧ కోటి ౯౧ లక్షల బిల్లర రు.
౧౩౪౮	౧ ,, ౯౪ ,,
౧౩౪౯	౨ ,, ౩ ,,
౧౩౫౦	౧ ,, ౯౬ ,,

తర్వాతి లెక్కలు మనకింకా తెలియవు. అయిదారు లక్షలుహెచ్చో తగ్గో ఉంటుందిలెండి. ఈలెక్కలనుబట్టిచూస్తే అబ్కారీఆదాయములో ఏమిన్నిలోటు కనబడదు. పైగాదినదినాభివృద్ధిగా ఉన్నది. అయితే రాష్ట్రమంతటను ప్రచారముచేసినదాని కేమిఫలితమున్నట్లు? ఏమియులేదనే చెప్పవలెనుకదా! అయినచో యీశ్రీరంగనీతులవలన, యీకంఠశోషవలన, ఈగట్టుకురాళ్లు మోయుటవలన ఏమియుపయోగము.

మితపానప్రచారము వట్టివ్యర్థ ప్రయత్నము! వృథాశ్రమ! దురభ్యాసాలకు లోనైనవారు ఉత్తుత్తి మాటలవలనఎన్నడును సంస్కారమును పొందరు. కాఫీ తేనీరు త్రాగేవారు కనీసము రెండుపూటలైనా పానీయములేకుంటే తల్లక్రింద గుదురు.కొందరికిమతిభ్రమణము కలుగును.కొందరికి తలనొప్పి వేయును.కొందరికి కడుపునొప్పి, కొందరికిసీరసము కలుగును మరికల్లుసారా త్రాగేవారికి మాత్రమట్లుకాదా? వారికిగుండెలాగును- నోరెండును,కంఠముపట్టుకొనును. ఉత్సాహము నశించును. అశక్తత ప్రబలును. ఎవరి మేరకు వారికితగినన్ని పాకులుండనే ఉన్నవి, ఒకదిక్కులైసెన్సుఇచ్చి దుకాణాలుపెట్టించి ఇంకొకదిక్కు-త్రాగవద్దండి అని తియమంత్రాలు బోధించితే ఎవరు వింటారు: దుకాణాలు దూరముగాఉంటే అక్కడికికూడా త్రాగుబోతులు పోయి తీరుతారు. కొద్దిదుకాణాలేఉంటే వాటిలోనే త్రాగుబోతులసంఖ్య పెరిగిపోతుంది. ధరయెక్కువైతే రెండుముంతలు త్రాగేవాడు ఒకటిన్నర తాగుతాడు. మొత్తముపై తాగేవారి సంఖ్యపెరుగుతుంది కానితగ్గదు.

అయితే మద్యపానమును నిరోధించేదెట్లు? అని ప్రశ్నించవచ్చును. విమర్శించుట సులభము. తప్పుపట్టుట సుకరము- కాని నడిపించితే తెలుస్తుంది- అని ఆక్షేపకులుతప్పకుండా అంటారని మాకు తెలియును- మద్యపానాన్ని సమూలంగా ఒకేదెబ్బతో నిర్మూలించవచ్చును- ఎట్లనగా మితపానసంఘాన్ని మొట్టమొదట రద్దుచేయవలెను- పాపము ఈ సంఘసభ్యులకు ఇకమీద శ్రమఇచ్చుట చాలాఅనవసరము- తర్వాత అబ్కారీ కచ్చేరీని ఎత్తివేయవలయును- అందలి ఉద్యోగులకు పెన్షనిచ్చేవారికిచ్చి పంపి తక్కినవారిని వేరేకచ్చేరీలలోచేర్చి వేయవలెను- కల్లు,సారా,భంగు,నల్లమందుమున్నగు మత్తుద్రవ్యాలను అమ్మగూడదు- సిద్ధముచేయగూడదు. ఉపయోగించగూడదు- అని ఒక కఠినశాసనము చేసివేయవలెను- అంతే-

ఇంత సులభోపాయము మాకు తెలియక పోయెనా! ఏటేట రెండుకోట్ల రూపాయిల నష్టమును ఎట్లుభర్తీచేయవలెనో అనసంగతి గమనించకుండా ఎటు పట్టితే అట్లువ్రాసి వేయవచ్చును అని వెనువెంటనే మరొక ఆక్షేపణము బయలుదేరునని కూడా మాకుతెలియును- దానికిసమాధానము తెలుపుకొనుచున్నాము-

౩. పదికోట్ల భర్తీకిగాను మొట్టమొదట ౧౫౦ రూపాయిలకన్న మించిన సెలజీతములు కల సర్కారీ ఉద్యోగుల జీతాలలో నూటికి ౫ నుండి ౨౦వరకు తగ్గించుచూ పోవలెను. అనవసరముగు ఉద్యోగులను కచ్చేరీలను ఎత్తివేయవలయును- ఆదాయంపన్ను విధించవలెను- చావుపన్నులను శాసించవలెను- ఈత చెట్లను తాటిచెట్లను నేసే పరిశ్రమలలో ఉపయోగించవలెను- అనగా ఈతబెల్లము తాటిబెల్లము చేయించి అమ్మించవలెను- తాళ్లు మున్నగు ఇతరపరిశ్రమలు ఎన్నిసాధ్యమో వాటిని చేయించవలెను- ఇంకా యిట్టివెన్నైనను ఆలోచించి చేయవలెను- ఈపని ప్రభుత్వము వారిది మాదికాదు- సూచించుట మావంతు- చేయుటవారివంతు- ఈనాడు చేయకుండిన ఇంకాపదేండ్లకైనా చేయవలసి వస్తుందని మేమాత్రము భావించుచున్నాము.

చీనా దినము.

చీనాదినమును అఖిలభారత దేశములలో ఉత్సవముగా ౭ మార్చినాడు చేసినారు. ఏవిషయములో భిన్నించినను ఈచీనావిషయములో కాంగ్రెసు, ముస్లింలీగు బ్రిటిషిండియా ప్రభుత్వము దేశీ సంస్థానాలవారు అందరును ఏకీభవించినారు. వైస్రాయిబహద్దరుగారు దీనికై ప్రోత్సాహాలుచేసి ఆరంభించినారు. గవర్నర్లు గొప్పసానుభూతి చూపినారు. కొందరు ప్రథమచందాలనిచ్చి ప్రోత్సహించినారు. దేశమంతటను ఈ ఉత్సవము విజయవంతముగా జరిగినది. ఇటీవల చీనా నియంతయగు చాంకేషేఖుగారు హిందూస్థానమునకువచ్చి హిందూస్థానీలపై తమకుగల అపారప్రేమను వెల్లడించినారు. హిందూస్థానమందు వైస్రాయి బహద్దరుగారిని మొదలుకొని అ.దరధికారులును, మహాత్మాగాంధీగారిని మొదలుకొని ప్రజలందరును స్త్రీలును అన్ని మతాలవారును భిన్నభిన్న రాజకీయశాఖలవారును రాజులును నవాబులును అందరును వారికిఘనముగు స్వాగతమిచ్చి గౌరవించిరి. చీనా, ఇండియా రెండును గట్టిప్రయత్నముచేసిన ప్రపంచశాంతిని నిలబెట్టగలవని వైస్రాయిగారును షేఖుగారును నెహ్రూవంటి నాయకులును ఏకాభిప్రాయులై యున్నారు. ఈవిధముగా చీనాసమస్యపై భారత దేశమందు ఏకమత్యముకుదిరినది. చీనాదినమునాడు చాలామంది ద్రవ్యసహాయముచేసినారు. మనమెంతబీదవారమైనను మనశక్తికొలది చీనాకు ద్రవ్యసహాయము చేయుటవలన మనము ఆత్మసహాయము చేసికొన్నవారమగుదుము. బర్మాకు కష్టంవచ్చిందనగానే వేవవేల-చీనాసైనికులు బర్మాకు వచ్చి యుద్ధము చేయుచున్నారు. అదే విధముగా మలయాలో చీనాసేనవెళ్లి యుద్ధముచేసియుండెను. చీనావారుమన బ్రిటిషువారి సేవలోలేరు. కేవలము మిత్రత్వ ధర్మమును వారు నిర్వహించినారు. హిందూస్థానముపై జపాను భీభత్సము ఆవరించియున్నది. దేశమంతయు కదలిపోయి యున్నది. ఇట్టి సమయములో మనకు చీనావారు చాలాతోడ్పడగలరు. కావున ప్రతిభారతీయుడు జాతిమతభేదములేకుండా చీనాకు ద్రవ్యసహాయము చేయవలెను. చీనాదినము గడిచిపోయినదని ఊరకుండగూడదు. ఎప్పుడైనను చిన్నమొత్తముకాని పెద్దమొత్తముకాని హైదరాబాదు ప్రభుత్వ ఫైనాన్సు కచ్చేరీ కార్యదర్శిగారిపేర పంపవచ్చునని తెలియవచ్చినది. కావున అచ్చటికి పంపవలెనని కోరుచున్నాము.

హోలీ ఉత్సవములు

(స్వ-వి-) సూర్యాపేట: ౩౧-౫-౫౧ఫ, నిన్న టిదినము ఆర్యసమాజమందిరమున హోలీ పండుగఅత్యంతవైభవముతో కొనసాగింపబడినది, (సాయంకాలమున సుమారు నూర్గురుయువకులు (ప్రభాతఫేరీలు) సమాజభవనమునుండి బయలుదేరి, నగరసంకీర్తనము జరిపిరి-

సాయంత్రము ౫గంటలకు మహాసభప్రారంభమైనది. సభాధ్యక్షులై శ్రీయుతులు కోదాటి నారాయణరావు పంతులు (బి.ఏ) గారిని, ప్రతిపాదించుచు, "శ్రీవారు మనకాలాకామంతటి కీర్తి అదృశ్యపురుషులు. మనపరిసరములలో వారి ప్రతిభావిశేషముచేతను, అనల్పకృషిచేతను ఆర్యాద ములచేతను అభివృద్ధిపొందని సంస్థయేలేదు-ఇట్టి వారిని నేటిసభకు అధ్యక్షులుగా ఎన్నుకొనుట మహాభాగ్యము" అని, ఉపమంత్రిగారు పెలవిచ్చిరి- శ్రీలాభిశెట్టి లింగయ్యగుప్త గారు బలపర్చిన పిమ్మట శ్రీపంతులు గారు అధ్యక్షపీఠమునలంకరించి హిందువులకు పండుగల ప్రాముఖ్యతఏటిదో, వానిని సలుపవలసినవిధము లెట్టివో, ఎరుకపరచి, పండుగలపేరున జరుగుచున్న, కొన్ని అసంబద్ధపు- అసభ్యపుఆచారములను ఖండించి. వానినిమాన్పుమాపకంకణముకట్టవలెనని శ్రీవారు సభికులనుద్బోధించిరి తరువాత, శ్రీయుతులు గన్నాఅప్పయ్యరెడ్డి, మురహరిరెడ్డి లాభిశెట్టి లింగయ్య గుప్త, సుబ్బారావుప్రభృతులు పండుగను సక్రమపద్ధతిని జరుపువిషయమై ముచ్చటించిరి.

ఈక్రిందితీర్మానము ఏకగ్రీవముగా సభలో ఆమోదించబడినది. "పండుగ సమయములో, సభ్యతావిరుద్ధముగు పేచములదాల్చి, భిక్షాటన చేయువారలలో తగినప్రబోధముకల్పించి, పండుగలయందిమిడియున్న ప్రాముఖ్యతను తగుప్రచారముచేయుటకు యీసభవారిని కోరనైనది".

మితపాన ప్రచారము

వరంగల్‌లో జరుగుట

రాజాబహద్దరుగారికి సన్మానము

౨౫ఫర్వర్దినాడు రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారువరంగల్ మద్యపాన విరోధకసంఘమువారి ప్రచారసందర్భములో ఆహ్వానింపబడి వెళ్లియుండిరి. హన్మకొండలోని స్థానికకళ్ళ విద్యార్థిసంఘకర్తలు వెంటలొనిగా గుమిగూడి వారికి స్వాగతము స్వాగతమిచ్చిరి- రాజా బహద్దరుగారు వడ్డేపల్లిలో శ్రీపింగళివెంకటరామారెడ్డి దేశముఖుగారిబంగ్లాలోదిగి వారిఅతిథిగానుండిరి- అక్కడనుండివారును శ్రీపింగళివెంకట రామారెడ్డిదేశముఖుగారును హనుమకొండకు సాయంత్రము ౫గంటలకువచ్చిరి- అచ్చట రాజరాజనరేంద్ర గ్రంథాలయమునకు ఆహ్వానింపబడిరి- గ్రంథాలయమును శ్రీవారుచూచి చాలాసంతోషించిరి- గ్రంథాలయములో పొనుఅపక్షాన సన్మానపత్రమర్పింపబడెను- హరాక్కారా శ్రీనివాసరావుగారు దానినిచదివిరి- రాజాబహద్దరుగారుదానికి జవాబిచ్చుచుమాతృభాషాభిమానముచాలామంచిదనియు దానినివృద్ధిచేసుకొనవలెననియు గ్రంథాలయములవల్లప్రజలకు మంచిఉపయోగమున్నదనియు అందుఎప్పటికప్పుడు ఆధునికవాఙ్మయగ్రంథాలనుచేర్చుచు ప్రజలకుమలకు తోడ్పడవలెననియు బోధించిరి.

అక్కడినుండిరాజాబహద్దరుగారు మటెవాడలో మితపానసంఘము వారేర్పాటుచేసినసభకు అధ్యక్షతవహించుటకై వెళ్ళిరి- గొప్ప ఊరేగింపుతోవారిని పోవలుతీసుకొనివెళ్లిరి. వరంగల్ సుబేదారుగారు సభనుప్రారంభించుమనిరి- ఈసభనుప్రారంభించుటకు నాకుచాలా ఆనందమైనది- దీనిలోపాల్గొన్నవారిసంఖ్యనుచూడగా ఇచ్చటివారు మద్యపానమునుబాగా నిరసించువారని స్పష్టమైనది- ఈసభనురాజాబహద్దరుగారు జయప్రదముగానడుపుదురని సంపూర్ణముగా విశ్వాసము కలదు- రాజాబహద్దరుగారు అసామాన్యవ్యక్తి. పేరులనేకసంస్థలకు రాష్ట్రాభివృద్ధిని కోరువారు యీజనసామాన్యమునవహించి తోడ్పడుచున్నారు- ఇట్టివారుఈనాటిసభకువచ్చుట మనందరి అదృష్టవిశేషము.

తర్వాతరాజాబహద్దరుగారు ఒక గంటకాలము మత్తుద్రవ్యాలలోచాలమధురముగా అందరికీఅర్థమగునట్లుగా హాస్యరసయుక్తముగా ఎన్నెన్నియో అనుభవవిశేషములను తెలుపుచు సభారంజకముగా ఉపన్యసించిరి- మద్యపానమువల్ల ఆర్థికముగా, శారీరకముగా నైతికముగా మానవులకెట్లనష్టము కలుగుచున్నదో వివరించిచెప్పుచు ఇట్లనిరి- ప్రభుత్వమువారు మద్యపానమును క్రమక్రమముగా నిర్మూలించుటకు తెలుదియరు- జనులలోఅట్టి అభిలాష సంపూర్ణముగా ఉండుటకై మొదట వాతావరణమును కల్పించుటఅవసరము- అందుచేతప్రభుత్వమువారు మద్యద్రవ్యముల ధరలను కూడా చాలాహెచ్చించినారు- మద్రాసులో కొన్నిజిల్లాలలో కాంగ్రెసుప్రభుత్వము మద్యమును అణిచివేసెను- అప్పుడుసేలంలో రాజగోపాలాచారిమంత్రిని అచ్చటిస్త్రీలు మంగళహారతులతో స్వాగతమిచ్చిరి. కారణముడుగగా మద్యమును అణిచినందువలన వారిభర్తలు మంచివారై కుటుంబములు క్షేమముగాఉన్నవనితెలిపిరి.

ప్రజలు మనరాష్ట్రములోకూడా ఈఅభ్యాసమునుండి దూరముకావలెను-అప్పుడుప్రభుత్వమువారుకూడా వారికాంక్షలనుతీర్చెదరు-మనము మన-నిజాంప్రభువుగారి చల్లనిపరిపాలనలో ఉన్నాము- శ్రీవారియాయురారోగ్యములై మనవెల్లప్పుడును ప్రార్థించవలెను-

తర్వాత రావు కోటీశ్వరరావుగారును మామూలీనారాయణగారును ఇతరులును మాట్లాడిరి.

మరునాడురాజాబహద్దరుగారికి స్థానికవర్తకసంఘముపక్షమునను స్థానికరెడ్డిహాస్టలు విద్యార్థులపక్షమునను సన్మానపత్రములర్పింపబడెను. వాటినిశ్రీవారు తగినరీతిగా ప్రత్యుత్తరమిచ్చి వారికి హితబోధచేసిరి-

౨౦ఫర్వర్దినాడురాత్రివరకు రాజాబహద్దరుగారు హైదరాబాదుకు రైలుబండిలో వెళ్ళిపోయిరి-

హైద్రాబాదులో విద్యావిధానం

న॥ మెహిదీయార్జంగ్ బహద్దరుగారు నవాబ్ మెహిదీయార్జంగు బ॥గారు ఔరంగాబాదులోనుండి ౬మార్చినాడు యీక్రింది విధముగా ఉపన్యాసమిచ్చినారు-

న్యాయముగాపిల్లలకు వారి మాతృభాషలోను స్థానికభాషలోనైనఒకభాషలోనువిద్య చెప్పించవలెను- హైదరాబాదులో ౪భాషలున్నవి- అందరికైనా ఒకభాషలో విద్యచెప్పించుప్రశ్న రాగా హిందూస్థానీనిర్ణయించిరి. కారణమేమనగా ఇదిసమష్టిభాష- ఇదిహిందూస్థానము యొక్క జాతీయభాష-

పూనాలో మహారాష్ట్ర విద్యాపీఠమున్నూ మైసూరులో కన్నడ పీఠమున్నూ, వాల్తేర్‌లో "తెలుగు"పీఠమున్నూ ఏర్పాటుచేస్తేమేము స్వాగతమిస్తాము- హైదరాబాదులో ద్రవ్యాభావముచేత రాష్ట్రములో నాలుగువిద్యాపీఠాలు ఏర్పాటుచేయుట కష్టమైనది.

ఇక్కడప్రారంభవిద్య బాలుర మాతృభాషలోనే ఇవ్వబడుచున్నది- మాధ్యమిక తరగతులలో పిల్లలుహిందూస్థానీలో నేర్చుకొనవలెను- దీనివలనవారు సమష్టిభాషను నేర్చుకొనిదేశకచ్చేరీలలోపిరికి తగిన ఉద్యోగాలున్నూ లభించును-

బనారసు విద్యాపీఠోత్సవములో మహాత్మాగాంధీగారు తమఉపన్యాసములోచెప్పిన భావాలతో హైదరాబాదు ప్రభుత్వమువారు పూర్తిగా ఏకీభవించుచున్నారు- హిందూస్థానీని చాలాసులభముగాచేస్తే బాగుంటుంది- దీనిలోపార్సీ అరబీ సంస్కృతంలోని కఠినపదాలనుతీసివేయవలెను- ఇదేపద్ధతిని హైదరాబాదు ప్రభుత్వము అవలంబించియుండెను- ఇప్పుడునుఅట్లే వర్తించుకొనుచున్నది-

ఉస్మానియావిద్యాపీఠములో కన్నడము తెలుగు మరాఠీ భాషలలో ఎం.ఏవరకు చదివేఏర్పాట్లు చేసినామని నవాబుగారు చెప్పుముగించిరి-

హుమ్నాబాదులో హోలీ సందర్భములో హిందూముస్లింఅల్లరులు జరిగెననియు అందుచలగురుమంది చనిపోయినారనియు చాలామందికి దెబ్బలుతగిలినవనియు గరళవ మాత్రము అమలులోపెట్టినారనియు, ఇదంతయు కాలాతీతమందిరం వద్దజరిగిన ఊరేగింపులోజరిగినదనియు తెలియవచ్చుచున్నది-

గాంధీ-షేక్ సతి ముచ్చట్లు

"హరిజన"పత్రికలో మ. దే. గారిట్లువ్రాయుచున్నారు.

చాంకేషేఖుగారి భార్యకు గాంధీగారు తక్లీపై వడుకుటనుచూపింది ఇదిఅల్లరిచేసే యంత్రము కాదు. ఇదిచంపను ఇదిప్రాణాలిచ్చునట్టిదిఅనిఅన్నాడు- అమెదాన్ని బాగాచూచి దీనిపైన డికేపద్ధతి మీరునాకు నేర్పవలసివుంటుంది" అన్నది-

